Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 331
పేజీలు : 3
సోమవారం 06.07.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

T MEDIA
(తెలుగు డిజిటల్)
క్లాసిఫైడ్స్ (ప్రకటనలు)
20 పదాలు, 4లైన్లు తో
కేవలం రూ 119/- లు మాత్రమే
అద్దె కు | అమ్మకం | ఉద్యోగ | ఉపాధి అవకాశాలు
తదితర ప్రకటనలు
నోట్: అన్ని రకాల ప్రకటనలకు జీ ఎస్ టీ బిల్లు ఇవ్వబడును.
సంప్రదించండి:
8919710365
7382990365
8500459365
ప్రకటన ఇవ్వండి విజయవంతం చేయండి
త్వరగా • సులభంగా • నమ్మకంగా

## రెండో రోజుకు చేరిన
# ఖమేనీ అంతిమయాత్ర



- ప్రార్థనలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరు
- ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ కౌంటర్

**టీ మీడియా, జూలై 5 , ఢిల్లీ బ్యూరో :** ఇరాన్ దివంగత సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన పాటు మృతి చెందిన నలుగురు సభ్యుల అంతిమ యాత్ర రెండో రోజు కొనసాగుతోంది. ఖమేనీ, ఆయన కుటుంబ సభ్యుల శవపేటికల వద్ద ఆదివారం ప్రార్థనలు జరిగాయి. ఖమేనీ పార్థీవ దేహాన్ని ప్రజల సందర్శనార్థం ఇమామ్ ఖొమేనీ గ్రాండ్ ముసల్లాలో ఉంచారు. అక్కడే ప్రార్థనలు జరిగాయి. ఈ సామూహిక ప్రార్థన ప్రారంభానికి కొన్ని గంటల ముందే ముసల్లాలోని ప్రధాన ప్రాంగణం నిండిపోయింది. ఈ మేరకు అంతర్జాతీయ కథనాలు పేర్కొన్నాయి.

### ఇరాక్‌కు కూడా ఖమేనీ పార్థీవదేహం

అలీ ఖమేనీ, ఆయన కుటుంబ సభ్యుల పార్థీవదేహాల వద్ద ఆదివారం ప్రార్థనలు చేసిన అనంతరం సోమవారం టెహ్రాన్ తరలించనున్నారు. మంగళవారం పవిత్ర నగరమైన ఖోమ్‌లో అంత్యక్రియల ఊరేగింపు జరుగుతుంది. అనంతరం ఖమేనీ భౌతికకాయాన్ని ఇరాక్‌లోని నజఫ్, కర్బలా నగరాలకు విమానంలో తరలిస్తారు. గురువారం ఇరాన్‌లోని మషద్ నగరంలో అలీ ఖమేనీ భౌతికకాయాన్ని ఖననం చేయనున్నారు.

### ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ మండిపాటు

మరోవైపు, ఖమేనీ అంత్యక్రియల సమయంలో కాల్పులు జరపబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై అర్మేనియాలోని ఇరాన్ రాయబార కార్యాలయం స్పందించింది. ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడింది. ఒక వ్యక్తిని చంపడం ద్వారా వారి ఆదర్శాలను తొలగించలేమని పేర్కొంది. "ప్రజలను చంపవచ్చు. కానీ వారి ఆదర్శాలను చంపలేరు. మీరు (అమెరికా, ట్రంప్‌ను ఉద్దేశించి) ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీని చంపారు. కానీ వాస్తవానికి మీరు ఒక పరిమళ ద్రవ్యం సీసాను పగలగొట్టారు. దాని సువాసన నలుదిక్కులా వ్యాపించింది. మీకు నాగరికత, చరిత్ర, గౌరవం ఏవీ లేవు కాబట్టి మీకు ఈ విషయాలు అర్థం కావు. " అని అర్మేనియాలోని ఇరాన్ ఎంబసీ ప్రకటన విడుదల చేసింది.

### తండ్రి అంత్యక్రియలకు కుమారుడు గైర్హాజరు

కాగా, ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిగిన వైమానిక దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ చనిపోయారు. అనంతరం సుదీర్ఘ కాలం పాటు పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగడం వల్ల ఖమేనీ అంత్యక్రియలు చాలా కాలం ఆలస్యం అయ్యాయి. అయితే, ఖమేనీ అంతక్రియల్లో ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ పాల్గొనట్లేదు. మొజ్తబా ఖమేనీని హత్య చేస్తామని ఇజ్రాయెల్ బెదిరిస్తున్న నేపథ్యంలో భద్రతాపరమైన కారణాలతో తన తండ్రి అంత్యక్రియలకు మొజ్తబా హాజరుకావట్లేదు.

### ఖమేనీ జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతాను : ఇరాన్ అధ్యక్షుడు

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ శనివారం మాజీ సుప్రీం లీడర్ ఖమేనీకి నివాళులర్పించారు. అలీ ఖమేనీ వారసత్వం ప్రపంచ దేశాలకు స్ఫూర్తినిస్తూనే ఉందన్నారు. ఖమేనీ జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ రోజు విప్లవ అమరవీరుడైన అలీ ఖమేనీ మార్గదర్శకత్వంలో దయ, ఐక్యత, గౌరవం, స్వాతంత్ర్య సందేశం అన్ని దేశాలలో ప్రతిధ్వనిస్తోందని అన్నారు. తాను అమరవీరుడైన నాయకుడికి వీడ్కోలు పలకలేదని, ఎప్పటికీ పలకబోనని చెప్పారు. అలీ ఖమేనీ తన మనసులో, హృదయంలో ఎప్పటికీ సజీవంగా ఉంటారని భావోద్వేగానికి గురయ్యారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.కాగా, ఇరాన్ దివంగత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ అంతిమయాత్ర అధికారికంగా శనివారం ప్రారంభం అయ్యింది. ఇరాన్, ఇరాక్‌లోని ఐదు నగరాల్లో ఏడు రోజులు పాటు ఈ అంత్యక్రియలు జరుగుతాయి. ఖమేనీ పార్థివ దేహాన్ని ఆయన సొంత పట్టణం ఇరాన్‌లోని మషహద్‌లో జులై 9న ఖననం చేస్తారు. శనివారం ఖమేనీ భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచగా, ఆయనకు శ్రద్ధాంజలి ఘటించేందుకు వేలాదిమంది రావడం గమనార్హం. వారంతా ప్రతీకారానికి గుర్తుగా ఎర్రజెండాలను పట్టుకొన్నారు. డెత్ ఆఫ్ అమెరికా అంటూ నినాదాలు చేశారు. కాగా, ఖమేనీ అంతక్రియల కార్యక్రమంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలీబఫ్, రివల్యూషనరీ గార్డ్ అధిపతి జనరల్ అహ్మద్ వహీదీతో పాటు తదితరులు హాజరయ్యారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు కేటీఆర్

- బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు



**టిమీడియా, జులై 5, జయశంకర్ భూపాలపల్లి**

ఉదయం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్నెపల్లి పంప్‌హౌస్ పరిశీలనకు బీఆర్ఎస్ నేతల బృందం బయలుదేరింది. కన్నెపల్లికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్? కేటీఆర్ చేరుకున్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ కంపోజ్ లోపలికి అనుమతి లేదన్న పోలీసులతో బీఆర్ఎస్ నేతలు మధ్య వాగ్వాదానికి దిగారు. ప్రజాప్రతినిధులందరినీ అనుమతించాలని పోలీసులతో నేతల వాగ్వాదానికి దిగారు.

### ప్రభుత్వానికి ఎందుకంత భయం?

కన్నెపల్లి నుంచి లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలోకి పోతుందన్న కేటీఆర్ కన్నెపల్లి వద్ద నీటి లభ్యతను ప్రజలకు చూపించేందుకే వెళ్తున్నానని కేటీఆర్ తెలిపారు. మేడిగడ్డతో సంబంధం లేకుండా కన్నెపల్లి నుంచి నీరిచ్చే అవకాశముందని అన్నారు. కన్నెపల్లి సందర్శనకు వెళ్తుంటే ప్రభుత్వానికి ఎందుకంత భయమని ప్రశ్నించారు. సాగునీరు ఇస్తే యూరియా ఇవ్వాల్సి వస్తుందని ప్రభుత్వ భయమని, ధాన్యాన్ని మళ్లీ మద్దతు ధరకు కొనాల్సి వస్తుందని ప్రభుత్వ భయమని వెల్లడించారు.

### పోలీసులతో కేటీఆర్ వాగ్వాదం

కన్నెపల్లి పంప్‌హౌస్ సందర్శన కోసం ఉదయం కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నుంచి భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. వీరిని జనగామ జిల్లా పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. భారీ కాన్వాయ్‌కు అనుమతి లేదని కేటీఆర్‌కు చెప్పడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు – బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. అన్ని కార్లను అనుమతించాల్సిందేనని పోలీసులతో కేటీఆర్ వాగ్వాదం జరిపారు. చివరకు బీఆర్ఎస్ నేతల బృందం కన్నెపల్లికి బయలుదేరింది.

### బారికేడ్లు తోసుకుని లోపలికి

కన్నెపల్లి వద్ద పోలీసులు, బీఆర్ఎస్ నేతలు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేతలకు కంపోజ్ లోపలికి అనుమతి లేదని పోలీసులు తెలిపారు. ప్రజా ప్రతినిధులను అనుమతించాలంటూ పోలీసులతో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ వాగ్వాదానికి దిగారు. బారికేడ్లు తోసుకుని ఎమ్మెల్యే సంజయ్, జీ మంత్రి జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి లోపలికి వెళ్లారు.

### బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు

మరోవైపు కేటీఆర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్వీ నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. కేటీఆర్‌తో కలిసి కన్నెపల్లి పంపుహౌస్ సందర్శనకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. కేటీఆర్ వచ్చే మార్గంలోని హైదరాబాద్ నుంచి మొదలు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘనపూర్, హన్మకొండ, పరకాల, భూపాలపల్లిలో ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రస్తుత పరిస్థితులపై స్పందించనున్నారు. అయితే కేటీఆర్‌ను కన్నెపల్లి వద్దకు వెళ్లకుండా మధ్యలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయి.

# సంక్షేమం - అభివృద్ధికీ సమప్రాధాన్యత

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**టీ మీడియా,జూలై5,కల్లూరు :**

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు లలోనె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముందుగా కల్లూరు మండలం చిన్నకోరుకొండ గ్రామంలో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న చిన్నకోరుకొండి – కిష్టారం మరియు వైరా – నెమలి రహదారులు మధ్య ఉన్న లింక్ రోడ్ కు, తర్వాత రూ. 6కోట్ల 30లక్షల వ్యయంతో లోకవరం పెనుబల్లి రహదారి పై హైలెవల్ బ్రిడ్జి పనులకు ఆనతరం నగరాభివృద్ధి లో భాగంగా కల్లూరు ప్రధాన రహదారి లో రూ.93 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు, అలాగే తిరువూరు ఎక్స్ రోడ్ కల్లూరు జంక్షన్ వద్ద రూ.8కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం నుండి అశ్వరావు పేట జాతీయ రహదారి జంక్షన్ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. ప్రజలు అందించిన ఆశీస్సులు, దీవెనల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా, చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పాలన కొనసాగుతోందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హత కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గతంలో పేదలకు అందని సన్న బియ్యాన్ని ఇప్పుడు రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వని పరిస్థితిని మార్చి అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు.పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటిని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ప్రతి నియోజక వర్గానికి సుమారు 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని, అనంతరం కూడా దశలవారీగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో తొలి విడతగా రూ.6 వేల చొప్పున టిగ్..టిగ్ అనె మెసేజ్ ద్వారా జమ అవుతున్నాయని, రెండు మూడు రోజుల్లో పూర్తిగా అందరికీ జమ అవుతాయని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకం అందిస్తున్నామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.తాను కల్లూరు మండలంలో పుట్టి పెరిగిన వ్యక్తినని, పాలేరు నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గం కూడా తన సొంత ప్రాంతమేనని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని, ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ రూ.15 కోట్ల పనులతోనే అభివృద్ధి ఆగిపోదని, కొత్త మున్సిపాలిటీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.పేదల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీపై
# పోలీస్ శాఖ కీలక ప్రకటన..

- ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఖాళీలు

**టిమీడియా, జులై 5, హైదరాబాద్ బ్యూరో :**




పోలీస్ కొలువు సాధించాలనే పట్టుదలతో ఉన్న నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రంలో భారీగా పోలీస్ ఉద్యోగాల భర్తీకి సర్కారు అనుమతినిచ్చింది. మొత్తం 7,437 పోస్టుల నియామకాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆదివారం అధికారిక ప్రెస్ నోట్‌ను విడుదల చేసింది. పోలీస్ శాఖతో పాటు ఫైర్, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఎస్ఐ, ఏఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ నియామకాలకు సంబంధించిన పూర్తి వివరాలు, ఏ ఏ శాఖల్లో ఎన్ని ఖాళీలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

పోలీస్ శాఖ (మొత్తం ఖాళీలు: 5,000)
పోలీస్ శాఖలో ఎస్ఐ, ఏఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు కలిపి 5000 ఖాళీల భర్తీకి ప్రభుత్వం జీవో నంబర్ 78 ద్వారా అనుమతి ఇచ్చింది.
పోలీస్ కానిస్టేబుల్ (సివిల్): 3,697 పోస్టులు,పోలీస్ కానిస్టేబుల్ : 1,052 పోస్టులు,
సబ్ ఇన్‌స్పెక్టర్ (సివిల్): 148 పోస్టులు,అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ : 23 పోస్టులు,
రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ : 14 పోస్టులు,రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ : 12 పోస్టులు,
కానిస్టేబుల్ (డ్రైవర్) : 20 పోస్టులు,కానిస్టేబుల్ : 24 పోస్టులు,రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్: 3 పోస్టులు,కానిస్టేబుల్ : 7 పోస్టులు,స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ --ఎస్.పి.ఎఫ్. జీవో నంబర్ 84 ద్వారా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో భారీగా ఉద్యోగాల భర్తీకి అనుమతి లభించింది.
కానిస్టేబుల్: 1,380 పోస్టులు,సబ్ ఇన్‌స్పెక్టర్: 44 పోస్టులు

ఫైర్ డిపార్ట్‌మెంట్ (మొత్తం ఖాళీలు: 790)
విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖలో జీవో నంబర్ 80 ప్రకారం నియామకాలు జరగనున్నాయి.
ఫైర్ ఫైటర్స్: 751 పోస్టులు,స్టేషన్ ఫైర్ ఆఫీసర్: 39 పోస్టులు,

జైళ్ల శాఖ (మొత్తం ఖాళీలు: 223)
ప్రిజన్స్ -- కరెక్షనల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్‌లో జీవో నంబర్ 83 ప్రకారం క్రింది పోస్టులను భర్తీ చేయనున్నారు.
వార్డర్ (పురుషులు): 196 పోస్టులు,వార్డర్ (మహిళలు): 12 పోస్టులు,డిప్యూటీ జైలర్ (పురుషులు): 14 పోస్టులు,డిప్యూటీ జైలర్ (మహిళలు): 1 పోస్టు.

నోటిఫికేషన్ ఎప్పుడు..?
హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆయా విభాగాల అధిపతుల నుండి లోకల్ కేడర్ వారీగా పోస్టుల విభజన, రోస్టర్ పాయింట్లు, విద్యార్హతల పూర్తి వివరాలు అందిన వెంటనే.. మరో కొన్ని రోజుల్లోనే అధికారిక రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్లను జారీ చేయనున్నట్లు టి ఎస్ ఎల్ పి ఆర్ బి చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ప్రెస్ నోట్ ద్వారా స్పష్టం చేశారు.సుదీర్ఘ కాలంగా నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు ఇది ఒక సువర్ణావకాశం. మరికొద్ది రోజుల్లోనే దరఖాస్తు ప్రక్రియ, వయోపరిమితి సడలింపు, సిలబస్ వంటి పూర్తి వివరాలతో కూడిన నోటిఫికేషన్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులోకి రానుంది. కాబట్టి అభ్యర్థులు ఇప్పటి నుంచే తమ ప్రిపరేషన్, ఫిజికల్ ఈవెంట్స్ ట్రైనింగ్ సాధనను వేగవంతం చేసుకోవడం మంచిది.



# ధరణిలో దొంగలు

## 10 వేల ఎకరాలు స్వాహా!


**టిమీడియా ,జులై 5, హైదరాబాద్ బ్యూరో :**

ధరణి పోర్టల్‌లో జరిగిన అక్రమాలపై సంచనల విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సాంకేతిక లోపాలను అడ్డుపెట్టుకుని 10 వేల ఎకరాల భూములకు సంబంధించిన హక్కులను దొడ్డిదారిన మార్చేసినట్లు విచారణలో గుర్తించారు. ఈ అక్రమాలకు సీసీఎల్ఏలోని ఇద్దరు సహా జిల్లాల్లో కొందరు సహకరించినట్లు తేల్చారు. పోలీసులు పలువురు అక్రమార్కులను అదుపులోకి తీసుకునట్లు తెలుస్తోంది.

### పట్టా భూముల్లోనూ వేల ఎకరాల దోపిడీ

సాగు భూముల రిజిస్ట్రేషన్లు–మ్యుటేషన్ల పోర్టల్ ధరణిలో 10 వేల ఎకరాల అక్రమాలు చోటు చేసుకుంది. పోర్టల్‌లోని లొసుగుల ఆధారంగా విలువైన భూములున్న ప్రాంతాల్లో వేల ఎకరాలకు సంబంధించిన హక్కులను దొడ్డిదారిన మార్చేశారు. ప్రధానంగా ఎకరా కోట్ల ధర పలికే రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతోపాటు సిద్దిపేట, రాజన్న–సిరిసిల్ల, జయశంకర్–భూపాలపల్లి జిల్లాల్లో భూఅక్రమాలు చోటుచేసుకున్నాయి. ఈ భూదోపిడీకి సీసీఎల్?ఏకు సంబంధించిన ఇద్దరు సహకారం అందించినట్లు తెలుస్తోంది. వివిధ జిల్లాల్లోని సిబ్బంది సైతం వారి బాటలో నడిచినట్లు తెలిసింది. దీనిపై విచారణ చేస్తున్న పోలీసులు ఇప్పటికే పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.ధరణిలో సాధారణంగా జరిగే ప్రక్రియ లేకుండా, దస్త్రాలను వాడకుండా భూములపై యాజమాన్య హక్కులు మారినట్లు పలు జిల్లాల్లో కలెక్టర్ల దృష్టికి వచ్చింది. దీనిపై సాంకేతిక, రెవెన్యూ చట్టాల నిపుణులతో అధ్యయనం చేయించి, ప్రాథమిక సమాచారం సేకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైబర్ క్రైం, ఐటీ విభాగాల వారితోనూ పరిశీలింపజేసింది. ఈ క్రమంలో పెద్దఎత్తున భూముల హక్కులు దారి మళ్లినట్లు గుర్తించింది. మరింత లోతుగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలంటూ రెండు రోజుల క్రితం ఐఏఎస్ అధికారులు, సైబర్ క్రైం, ఐటీ, ఎన్ఐసీ తదితర విభాగాల ప్రతినిధులతో ఉన్నతస్థాయి బృందాన్ని ఏర్పాటు చేసింది. వారు దస్త్రాలను పరిశీలించగా ఎసైన్డ్, ప్రభుత్వ, మిగులు, భూదాన్ భూములతోపాటు వివాదాల్లో ఉన్న పట్టా భూముల్లోనూ వేల కొలది ఎకరాల దోపిడీ

మిగతా 3లో..



# హైటెక్ హంగులతో 'ముంచాడు' : రూ.6 వేల కోట్ల స్కామ్?!

- దేశవ్యాప్తంగా వేలల్లో బాధితులు

**టీమీడియా, జులై 5, హైదరాబాద్ బ్యూరో :**

రూ.లక్ష పెట్టుబడి పెట్టండి. సంవత్సరానికి 48 శాతం వడ్డీ చెల్లిస్తాం. కంపెనీలో వాటాలు సైతం ఇస్తామంటూ దేశవ్యాప్తంగా వేల మందిని ముంచిన షేర్స్ బజార్ ప్రైవేట్ లిమిటెడ్, కిసాన్ పరివార్ లిమిటెడ్ సంస్థల వ్యవస్థాపకుడు నేనావత్ భూపాల్ నాయక్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. ఈ 2 కంపెనీల పేరుతో నిందితుడు దేశవ్యాప్తంగా దాదాపు 6 వేల మందిని మోసగించినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. బాధితుల్లో తెలుగు రాష్ట్రాలకు చెం దిన వారే 1500 మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది.

**హైటెక్ హంగులతో కార్యాలయాలు**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కందికొండకు చెందిన నేనావత్ భూపాల్ నాయక్ షేర్ మార్కెట్ ఎనలిస్ట్‌గా చేసే వాడు. తక్కువ వ్యవధిలో డబ్బు సంపాదించాలని పథకం వేసిన అతను, 2020లో షేర్స్ బజార్ ప్రైవేట్ లిమిటెడ్, కిసాన్ పరివార్ లిమిటెడ్ పేరుతో 2 సంస్థలను ఏర్పాటు చేశాడు. కూకట్‌పల్లి, కొండాపూర్‌లో దాదాపు 30 మంది ఉద్యోగులు, హైటెక్ హంగులతో కార్యాలయాలను ఏర్పాటు చేశాడు. ఎస్?బీపీఎల్ సంస్థ ద్వారా స్టాక్ ట్రేడింగ్ చేస్తామని, సెబీలోనూ రిజిస్టర్ అయ్యిందని ఆన్‌లైన్‌తో పాటు వేర్వేరు మార్గాల్లో ప్రచారం చేసేవాడు.

**ప్రకృతి వ్యవసాయం చేస్తోందని ప్రచారం**

కిసాన్ పరివార్ లిమిటెడ్ సంస్థ రైతుల నుంచి భూములు సమీకరించి, ప్రకృతి వ్యవసాయం చేస్తోందని ప్రచారం చేసేవాడు. ఇదంతా నమ్మి



ఎవరైనా ముందుకొస్తే కొన్ని పథకాల గురించి వివరించేవారు. ప్లాన్ ఏ కింద పెట్టుబడికి 18 శాతం లాభం, ప్లాన్ బీ కింద 30 శాతం, ప్లాన్ సీ కింద 48 శాతం చొప్పున వార్షిక లాభం ఉంటుందని ప్రచారం చేశారు. ఒకవేళ 12.5 లక్షల పెట్టుబడి పెడితే 5 గుంటల భూమి రిజిస్ట్రేషన్ చేసి, 24 శాతం చొప్పున లాభం ఇస్తామని నమ్మించారు. ఇది నమ్మిన వందలాది మంది బాధితులు రూ.కోట్లలో డబ్బు బదిలీ చేశారు.కొందరు బంగారం, పొలాలు అమ్మి రూ.కోటికి పైగా పెట్టుబడులు పెట్టారు. సంస్థ ప్రతినిధులు కొద్ది నెలలు లాభాలు ఇచ్చినా గతేడాది సెప్టెంబరు నుంచి చెల్లింపులు ఆపేశారు. బాధితులు డబ్బు గురించి అడిగితే కొంత ఆలస్యంగా ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత పత్తాలేకుండా పోవడంతో బాధితులు మోసపోయినట్లు గుర్తించారు.

**ఈవోడబ్ల్యూ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు**

మోకిలకు చెందిన విశ్రాంత నేవీ అధికారి సంజీవ్ గుప్తా సహా మరో 10 మంది భూపాల్ నాయక్ మాటలు నమ్మి ఈ రెండు సంస్థల్లో రూ.4.51 కోట్ల పెట్టుబడులు పెట్టారు. బాధితుల ఫిర్యాదుతో సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీస్ స్టేషన్‌లో జూన్ 15న కేసు నమోదు చేశారు. నిందితుడు కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా మోసాలు చేసినట్లు పోలీసులు అనుమానించారు. గుజరాత్‌లో కేసు నమోదు కాగా, భూపాల్ పారిపోయే అవకాశముందని భావించి లుకౌట్ నోటీసులు జారీ చేశారు. నిందితుడు 10 రోజుల కిందట శంషాబాద్ విమానాశ్రయంలో ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయత్నించే సమయంలో గుజరాత్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి తీసుకెళ్లారు. ఈ సమాచారం అందుకున్న సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు పీటీ వారెంట్ మీద భూపాల్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చి నిందితుడిని రిమాండ్ చేశారు. ఈ మోసంలో భూపాల్‌కు అట్లూరి ప్రసన్న, నేనావత్ రజనీ, నేనావత్ బాబూ నాయక్, నేనావత్ అనూష, దంతు రాంబాబు, శంకర్‌రావు తదితరులు సహకరించినట్లు బాధితులు తెలిపారు.

**కిసాన్ పరివార్ పేరుతో ప్రచార కార్యక్రమాలు**

ప్రధాన నిందితుడు భూపాల్ నాయక్ 2023 శాసనసభ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశాడు. నియోజకవర్గం పరిధిలో కిసాన్ పరివార్ పేరుతో కొన్ని ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. మండల స్థాయి ఏజెంట్లకు బైక్‌లు పంపిణీ చేశాడు. గ్రామాల్లో మంచి నీటి కోసం బోర్లు తవ్వడం, విద్యార్థులకు బస్‌పాస్‌లు పంపిణీ చేస్తూ ప్రచార కార్యక్రమాలతో ఊదరగొట్టాడు. అదే వ్యక్తి దేశవ్యాప్తంగా వేలాది మందిని ముంచి రూ.కోట్లలో మోసానికి పాల్పడి అరెస్టవ్వడంతో డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు విస్తుపోతున్నారు.

## హర్యానాలో ఎన్‌కౌంటర్

- ఇద్దరు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు హతం

**టీమీడియా జులై5, బహదూర్‌గఢ్ :**

హర్యానా లో జరిగిన ఓ భారీ ఎన్‌కౌంటర్ లో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు కీలక సభ్యులు హతమయ్యారు. మరణించిన ఆ ఇద్దరిపై హర్యానా పోలీసులు తలా లక్ష రూపాయల రివార్డు ప్రకటించారు. బహదూర్‌గఢ్ లో ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్ కౌంటర్ ఇంటెలిజెన్స్ యూనిట్, హర్యానా 'స్పెషల్ టాస్క్ ఫోర్స్ ' సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో ఢిల్లీ పోలీసు కానిస్టేబుల్ ఒకరికి గాయాలయ్యాయి.ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్ అధికారి ప్రమోద్ కుష్వా ఈ ఆపరేషన్ వివరాలు వెల్లడించారు. నిందితులను హిసార్‌కు చెందిన ప్రవేశ్, జఖోద్ ఖేరా గ్రామానికి చెందిన హిమాన్షుగా గుర్తించినట్టు తెలిపారు. వీరు లారెన్స్ బిష్ణోయ్-హరిరామ్ అలియాస్ హ్యారీ బాక్సర్-అనిల్ పండిట్ క్రైమ్ నెట్‌వర్క్‌తో సంబంధాలు కలిగి ఉన్నారని, పలు కేసుల్లో పరారీలో ఉన్నారని చెప్పారు. జూన్ 11న హన్సీలో కపిల్ అనే జిమ్ ఆపరేటర్‌ను పట్టపగలే దారుణంగా హత్య చేసిన కేసులో వీరు ప్రధాన నిందితులుగా ఉన్నారు.ఈ హత్యకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ కూడా అప్పట్లో సంచలనం సృష్టించింది. మరో తీవ్రమైన నేరానికి పాల్పడేందుకు నిందితులు ఆయుధాలతో బహదూర్‌గఢ్ ప్రాంతానికి వచ్చినట్లు పోలీసులకు కచ్చితమైన సమాచారం అందింది. దీంతో ఢిల్లీ స్పెషల్ సెల్, హర్యానా ఎస్టీఎఫ్ బృందాలు సంయుక్తంగా వారిని ట్రాక్ చేసి చుట్టుముట్టాయి. లొంగిపోవాలని కోరగా నిందితులు పోలీసులపై కాల్పులు జరిపారని హర్యానా ఎస్టీఎఫ్ ఎస్పీ విక్రాంత్ భూషణ్ తెలిపారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరపాల్సి వచ్చిందన్నారు.ఈ కాల్పుల్లో ఇద్దరు నిందితులతోపాటు ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్‌కు చెందిన కానిస్టేబుల్ అంకిత్ కాలికి బుల్లెట్ గాయమైంది. గాయపడిన ముగ్గురినీ వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ నిందితులిద్దరూ మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. కానిస్టేబుల్ అంకిత్ చికిత్స పొందుతున్నారని, అతనికి ప్రాణాపాయం లేదని అధికారులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌పై బహదూర్‌గఢ్ సదర్ పోలీస్ స్టేషన్‌లో కొత్త కేసు నమోదు చేసి, చట్టపరమైన విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు.

## బీటీ పత్తి రకాన్ని విడుదల చేసిన వ్యవసాయ వర్సిటీ

- ప్రైవేటు సంస్థల ఆధిపత్యానికి కొంత అడ్డుకట్ట

**టిమీడియా జులై5, హైదరాబాద్:**



పత్తి రైతులకు విత్తన ఖర్చు తగ్గనుందని ప్రతి యేటా విత్తనం కొనాల్సిన అవసరం లేదు ఉప కులపతి అల్దాస్ జానయ్య పేర్కొన్నారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయ లో కిద్వాయ్ కాటేజీ, రిసార్ట్స్ లో సమావేశం నిర్వహించారు. ఉప కులపతి మాట్లాడుతూ..విశ్వవిద్యాలయం వివిధ పంటలకి సంబధించి విడుదల చేసిన పన్నెండు కొత్త రకాల గురించి వివరాలు తెలియచేసారు. దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా బీటీ పత్తి రకం (డబ్ల్యూ జి సి వి బి టీ -28)అనే నూతన రకాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన కమిటీ ఆమోదం తెలిపిందని జానయ్య తెలిపారు. ఈ బీటీ పత్తి రకం దక్షిణాది రాష్ట్రాలలో సాగుకి మంచి అనుకూలమైనదని కేంద్ర కమిటీ నిర్ధారించిందని ఆయన పేర్కొన్నారు. బీటీ పత్తి విత్తన రంగంలో గత 20 ఏళ్ళుగా గా ప్రైవేటు సంస్థల ఆధిపత్యానికి విశ్వవిద్యాలయం రూపొందించిన ఈ కొత్త రకం తో కొంత అడ్డుకట్ట వేయవచ్చని ఆయన తెలిపారు. అదే విధం గా ఈ విత్తన రకం సాగు వల్ల ఎకరానికి సుమారు నాలుగు, ఐదు వేల రూపాయల విత్తనం పై పెట్టే ఖర్చు తగ్గుతుందని జానయ్య తెలిపారు. అంతే కాకుండా రైతులు తమ విత్తనాల్ని తామే మరలా విత్తుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు.

అదే విధం గా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన వివిధ పంటలకి చెందిన మరో 11 నూతన రకాలకి కూడా రాష్ట్రస్థాయి కమిటీ ఇటీవల విడుదలకు ఆమోదం తెలిపిందని అల్దాస్ జానయ్య తెలిపారు. ఆరు వరి రకాలు, మొక్క జొన్న, సోయా చిక్కుడు, కంది, పెసర, మినుము పంటలకి సంబధించిన ఒక్కొక్కటి ఆమోదం లభించిందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఈ కొత్త రకాలకు సంబధించిన విత్తనోత్పత్తి చేసి రైతులకి అందుబాటు లోకి తీసుకుని వస్తామని అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో వర్సిటీ పరిశోధనా సంచాలకులు డాక్టర్ మరాటీ బలరాం, ఈ ఈ పంట రకాల అభివృద్ధిలో పాలు పంచుకొన్న శాస్త్రవేత్తలు డా. ప్రశాంత్, డా. శ్రీధర్ సిద్ధి, డా. శ్రావణి లతో పాటు విశ్వవిద్యాలయ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## కారును ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

- నలుగురు మృతి

**టిమీడియా, జులై 5, నల్గొండ :**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయరహదారిపై హైదరాబాద్ వెళ్తున్న కారును ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న 8 ఏళ్ల బాలుడు సహా నలుగురు మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




**అతివేగంగా ఢీకొట్టడంతో**

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారి 65 పై ఉన్న యూటర్న్ వద్ద తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్‌బీఐ ఉద్యోగి ప్రసాద్ భార్య, కుమార్తె (15), కుమారుడు(10), ప్రసాద్ స్నేహితుడు శ్రీకర ప్రసాద్(62) మృతులుగా గుర్తించారు. వీరు ఏపీలోని కాకినాడ జిల్లా వాసులుగా గుర్తించారు. చెన్నై నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారును పెద్దకాపర్తి శివారులోని పెద్ద చెరువు కట్ట సమీపంలోని యూ టర్న్ వద్ద కారును వెనుక నుంచి విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. బస్సు, కారును వెనుక నుండి అతివేగంగా ఢీకొట్టడం మూలంగా కారు పల్టీలు కొట్టి నుజ్జునుజుగా మారింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఎనిమిది ఏళ్ల బాలుడి సహా నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.

**నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారు నుజ్జునుజ్జు కావడంతో అందులో ఉన్న వ్యక్తులను బయటకు తీసేందుకు పోలీసులు తీవ్రంగా కష్టపడ్డారు. గ్యాస్ కట్టర్ మెషిన్ సహాయంతో కారు భాగాలను కట్ చేసి అందులోని వ్యక్తులను బయటకు తీశారు. అనంతరం వారిని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్?ను చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించినట్లుగా ఎస్సై రవికుమార్ తెలిపారు. జాతీయ రహదారిపై ఈ ప్రమాద సంఘటన జరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ట్రాఫిక్?ను క్లియర్ చేశారు. సంఘటన స్థలాన్ని నార్కెట్పల్లి సీఐ సురేష్ సందర్శించి పరిశీలించాడు. అతివేగమే ఈ సంఘటనకు గల ప్రధాన కారణమా? మరి ఏదైనా ఉందా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.కారు చెన్నై నుంచి హైదరాబాద్ వస్తుండగా ప్రమాదం చోటుచేసుకోగా బస్సు బలంగా ఢీకొట్టడంతో కారు పూర్తిగా ధ్వంసమైంది. మృతులు ఏపీలోని కాకినాడకు చెందిన వారుగా గుర్తించారు. ప్రస్తుతం ఈ కుటుంబం హైదరాబాద్‌లో ఉంటున్నట్టు సమాచారం. ప్రమాదంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘోర రైలు ప్రమాదం..

- నలుగురు ప్రయాణికులు దుర్మరణం

**టిమీడియా జులై5, ఉంగుటూరు :**



ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. జిల్లాలోని ఉంగుటూరు మండలం, చేబ్రోలు రైల్వేస్టేషన్ సమీపంలో వేగంగా దూసుకొచ్చిన షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు దాటుతున్న ప్రయాణికులను బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే శరీరాలు ఛిన్నభిన్నమై అత్యంత దారుణంగా మరణించారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఒక యువకుడు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది.

**అసలేం జరిగిందంటే..?**

రైల్వే పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. ప్రమాదానికి గురైన బాధితులు చేబ్రోలు రైల్వేస్టేషన్ సమీపంలో అజాగ్రత్తగా ట్రాక్ దాటేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఒడిశా/పశ్చిమ బెంగాల్ వైపు వెళ్తున్న షాలిమార్ రైలు ఒక్కసారిగా దూసుకురావడంతో, వారు రైలును గమనించేలోపే ఈ ఘోర ప్రమాదం జరిగిపోయింది.

**ఘటనా స్థలానికి చేరిన పోలీసులు:**

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు రైల్వే అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఏలూరు రైల్వే పోలీసులు, స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గుర్తింపు లేని మృతదేహాలు: మృతదేహాలు పూర్తిగా క్షతగాత్రమవ్వడంతో మృతుల వివరాలు, వారు ఏ ప్రాంతానికి చెందినవారనే పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


**రైల్వే శాఖ అప్రమత్తం..**

ఈ ఘోర ప్రమాదం నేపథ్యంలో విజయవాడ-విశాఖపట్నం ప్రధాన రైల్వే లైన్ పరిధిలోని రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే, ప్రయాణికులు రైల్వే ట్రాక్‌లను దాటేటప్పుడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మాత్రమే ఉపయోగించాలని, ఇలాంటి అజాగ్రత్తలు ప్రాణాలకే ప్రమాదమని రైల్వే పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## చిరునామా మార్చిన 'సర్'....

- పేరు ఒకరిది.. ఫొటో మరొకరిది

**టిమీడియా జులై5, గంగాధర:**





కరీంనగర్ జిల్లా గం గాధర మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ తప్పులతడకగా మారిం ది. ఒక గ్రామ ఓటర్లకు సంబంధించిన గణనఫారాలు మరోగ్రామంలో కనిపించడం అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి అద్దంపడుతున్నది. ఫొటో ఒకరిది, పేరు మరొకరిది రావడంతో ఫారం ఎవరికి ఇవ్వాలో తెలియక బీఎల్‌వోలు తికమకపడుతున్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని డబ్బుతిమ్మయ్యపల్లి, పూడూర్ గ్రామాలు, రాజన్నసిరిసిల్ల జిల్లాలోని నీలోజిపల్లి, కొదురుపాక గ్రామాల్లోని ఓటర్లకు సంబంధించిన ఫారాలు గంగాధర జీపీకి రావడం విస్తు గొలుపుతున్నది. ఒక గణనఫారంలో గంగాధర గ్రామానికి చెందిన వ్యక్తి పేరు ఉండగా, అందులో మధురానగర్‌కు చెందిన వ్యక్తి ఫొటో ఉండడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఇతర గ్రామాలు, జిల్లాలకు చెం దిన వారి గణనఫారాలు తమ వద్దకు రావడం తో వారి వివరాలు తెలియక బీఎల్‌వోలు ఇ బ్బంది పడుతున్నారు. దీంతో ఫారాల పంపి ణీ నిలిచిపోయి కుప్పలుగా పేరుకుపోతున్నా యి. 'సర్'లో నమోదు చేసుకోకుంటే ఓటు కోల్పోయే ప్రమాదముందని ఓటర్లు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు స్పందించి పేర్లను సవరించాలని కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి సర్పంచ్ దండు ప్రవీణ్ అండ

- రూ.5 వేల ఆర్థిక సాయం

**టీ మీడియా,జులై05,సింగరేణి(కారేపల్లి):**



కష్టకాలంలో గ్రామ ప్రజలకు అండగా నిలవడమే ప్రజాప్రతినిధి బాధ్యత అని అప్పాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నారు.సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని భీక్యతండాకు చెందిన బాదావత్ రాములు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న సర్పంచ్ దండు ప్రవీణ్ మృతుని నివాసానికి చేరుకుని రాములు భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.కుటుంబం ప్రస్తుతం తీవ్ర విషాదంలో ఉన్నందున అండగా నిలవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ సందర్భంగా తాను ఏర్పాటు చేసిన సంత్వన నిధి నుంచి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చినా సాధ్యమైనంత మేరకు వెంటనే స్పందించి సహాయం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సంత్వన నిధి ద్వారా ఇప్పటివరకు పలువురు నిరుపేద,బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించామని చెప్పారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు.సర్పంచ్ దండు ప్రవీణ్ ఆపద సమయంలో చూపిన మానవత్వానికి మృతుని కుటుంబ సభ్యులు,గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా ముందుండి సహాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు,కుటుంబ సభ్యులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, జులై 5,దమ్మపేట:**

దమ్మపేట మండల పరిధిలోని నల్లగుంట గ్రామంలోని సర్వే నెంబర్ 273/1కు జరుగుతున్న భూవివాదానికి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబుకు ఎటువంటి సంబంధం లేదని సంబంధిత బాధిత రైతులు చైర్మన్ మువ్వా విజయ్ బాబు పై చేసిన ఆరోపణలు అవాస్తవమని మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం తీవ్రంగా ఖండించారు స్థానిక వినాయక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా చైర్మన్ మువ్వ విజయబాబు లాంటి ఉన్నతమైన వ్యక్తిని వివాదంలోకి లాగడం దారుణం అని అన్నారు ఈ క్రమంలోనే ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు రొయ్యల కుమార్ మాట్లాడుతూ నల్లగుంట సర్వేనెంబర్ 273/1 లో ఉన్న భూ వివాదం ఈనాటిది కాదని 2009 సంవత్సరము నుండి రైతులకు భూ యజమానికి మధ్య వివాదం జరుగుతూనే ఉందని ఎన్నడూ లేని కార్పొరేషన్ చైర్మన్



మువ్వా విజయబాబును నేడు తెరమీదకి తీసుకురావడం విడ్డూరంగా ఉందని అన్నారు ఒక ఉన్నతమైన వ్యక్తికి రాజకీయ రంగు పులమడం సబబు కాదని హితువు పలికారు నిరాధార ఆరోపణలు చేయటం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య అని ఆయన అన్నారు వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం చైర్మన్ మువ్వా విజయబాబును భూ వివాదంలోకి తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని అన్నారు భూవివాదాలను న్యాయపరంగా చట్టపరంగా ఎదుర్కోవాలి కానీ రాజకీయంగా ఎదుర్కోవాలని అనుకోవడం అమాయకత్వం అని అన్నారు తమ నాయకుడు చైర్మన్ మువ్వా విజయ్ బాబు పై ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలను తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు చైర్మన్ మువ్వా విజయ్ బాబు పై ఆరోపణలు చేసే ముందు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది అని అన్నారు వారి వద్ద ఎటువంటి ఆధారాలు ఉన్నా ప్రజల ముందుకు రావాలని సవాల్ విసిరారు ఈ దిశలోనే ఎటువంటి ఆధారాలు లేకుండా చైర్మన్ మువ్వా విజయబాబు పేరు ప్రస్తావించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, దిశా కమిటీ సభ్యురాలు సొంగా యేసుమణి, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్. స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, జమీదార్ బంజర్ సర్పంచ్ ఈ. నాగభూషణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాకా రమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిల నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యర్రా ప్రసాద్, చిన్న శెట్టి యుగంధర్, చిర్నేని వెంకయ్య, దారా రంగారావు, చింతల మురళి, దూదిగం రాంబాబు, మువ్వా విజయబాబు అభిమాన సంఘం నాయకులు

## తెలంగాణలో కొత్తగా లక్ష పెన్షన్లు!

**టిమీడియా జులై5, హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలకు మరింత అండగా నిలిచేందుకు ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న పెన్షన్ల పంపిణీలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. దాదాపు లక్ష మందికి పైగా అనర్హులు, ఏళ్ల క్రితమే మరణించిన వారి పేర్ల మీద కూడా నెలనెలా పెన్షన్లు డ్రా అవుతున్నట్లు ప్రభుత్వం నిర్వహించిన 'లైఫ్ అథెంటికేషన్ ప్రాసెస్' (జీవన ప్రమాణ ధృవీకరణ) ద్వారా పక్కాగా తేలింది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ ఖజానా దుర్వినియోగం కాకుండా ఉండేందుకు సదరు అనర్హుల పేర్లను జాబితా నుండి శాశ్వతంగా తొలగించాలని యోచిస్తోంది. ఈ ఖాళీల స్థానంలో అర్హత ఉండి, ఎదురుచూస్తున్న మరో లక్ష మంది నిరుపేదలకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది.

**ముమ్మరంగా లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ.**

ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా 2 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో సర్వేలు మరియు పరిశీలన ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. దీనికి అదనంగా, ఇప్పుడు తాజాగా గుర్తించిన లక్ష మంది అనర్హుల స్థానంలో మరో లక్ష మందిని చేర్చనుండటంతో మొత్తం లబ్ధిదారుల సంఖ్య మరింత పెరగనుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ అడుగులు వేస్తోంది. పారదర్శకమైన విధానాల ద్వారా నిజమైన పేదలకు త్వరితగతిన పెన్షన్లు అందేలా అధికారులు చర్యలు వేగవంతం చేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయం వల్ల సమాజంలో వెనుకబడిన, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగుల కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

## రైతు సేవలో కారేపల్లి సొసైటీ

- సహకార వారోత్సవాల్లో ఘనంగా వనమహోత్సవం

**టీ మీడియా,జూలై05,సింగరేణి(కారేపల్లి):**



రైతుల సంక్షేమమే కారేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) ప్రధాన లక్ష్యమని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,సింగరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) అన్నారు.సహకార వారోత్సవాల సందర్భంగా ఆదివారం కారేపల్లి సొసైటీలో ప్రత్యేక మహాజన సభతో పాటు వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను సొసైటీ ద్వారా పారదర్శకంగా,చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరు యూరియా విక్రయ కేంద్రాల ద్వారా ఎల్లప్పుడూ యూరియాను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు.రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎఫ్‌పీఓ ద్వారా తక్కువ ఖర్చుతో వ్యవసాయ అవసరాలు తీర్చడంతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.పంటలకు తక్కువ వ్యయంతో పురుగుమందుల పిచికారీ చేసేందుకు త్వరలో డ్రోన్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.ఎఫ్‌పీఓలో రైతులు రూ.2,000 వాటాధనం చెల్లించి సభ్యులుగా చేరితే కేంద్ర ప్రభుత్వం మరో రూ.2,000 వాటాను జమ చేస్తుందని, దీంతో సభ్యులకు పలు ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు.అలాగే సంఘం నుంచి రుణాలు పొందిన రైతులు తప్పనిసరిగా రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు.లేనిపక్షంలో అధిక వడ్డీ భారం పడటంతో పాటు న్యాయపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.సకాలంలో వడ్డీలు చెల్లించి ప్రభుత్వం కల్పిస్తున్న 3 శాతం వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.అనంతరం వనమహోత్సవంలో భాగంగా సొసైటీ ఆవరణలో సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ),చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,పాలకవర్గ సభ్యులు కలిసి మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు,డైరెక్టర్లు దేగల ఉపేందర్,అడ్డగోడ ఐలయ్య,మర్సకట్ల రోషయ్య,మధ్యాహ్నపు శ్రీను,వడ్డె ఆదిలక్ష్మి,రైతులు పాల్గొన్నారు.

## దాడులు, దౌర్జన్యాలకు పాల్పడితే సహించం

- ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్

**టిమీడియా, జూలై 5, కురవి:**



దళితులు, గిరిజనులపై వేధింపులు, దాడులు, మోసాలకు పాల్పడే వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం కురవి మండల కేంద్రంలో నిర్వహించిన ఎల్ హెచ్ పి ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఇప్పటికీ దళితులు, గిరిజనులపై దాడులు, అవమానాలు, ఆర్థిక దోపిడీలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలకు పాల్పడే వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించకపోతే ఇలాంటి ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. గిరిజనులు ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, అయితే వారికి నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు విక్రయించి మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు బానోతు రాందాస్ నాయక్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ మంగీలాల్ నాయక్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు లూనావత్ శంకర్ నాయక్, మురళీకృష్ణ, వినోద్, ఉపేందర్, నరేష్, వీరన్న, గణేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ అజ్మీర వీరన్నను పరామర్శించిన బెల్ రవి

**టీ మీడియా,జూలై05,సింగరేణి(కారేపల్లి):**





సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీ భీక్యతండాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ అజ్మీర వీరన్న తల్లి అజ్మీర ఈరి ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ విషాద వార్త తెలుసుకున్న హైదరాబాద్‌కు చెందిన బెల్ మేనేజర్ గుగులోత్ రవి ఆదివారం మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా అజ్మీర ఈరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సీనియర్ జర్నలిస్ట్ అజ్మీర వీరన్నను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.తల్లిని కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ,ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్పునిచ్చారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గుగులోత్ రవి మాట్లాడుతూ,కష్టసుఖాల్లో ఒకరికి ఒకరు అండగా నిలవడం మానవత్వానికి నిదర్శనమని అన్నారు.బాధలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బానోత్ బాలు,రాంకీ తదితరులు పాల్గొని మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కోర్ అర్బన్ రీజియన్ బిల్లు

## 2026'కు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

**టిమీడియా జులై5, హైదరాబాద్ బ్యూరో:**




తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగర పరిపాలనను మరింత సులభతరం, ఆధునికీకృతం చేయడంతో పాటు పర్యావరణ హితంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. నగర పాలనలో దశాబ్దాలుగా ఉన్న లోపాలను సవరిస్తూ సరికొత్త సంస్కరణలతో కూడిన 'కోర్ అర్బన్ రీజియన్ బిల్లు-2026' ముసాయిదాను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ నూతన బిల్లు అమల్లోకి వస్తే ప్రస్తుతం అమల్లో ఉన్న జీహెచ్ఎంసీ చట్టం పూర్తిగా రద్దు కానుంది.

**సరికొత్త సంస్కరణలు.. మూడు ముఖ్య ఉద్దేశాలు**

ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ సరికొత్త ముసాయిదా బిల్లు కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, పెరుగుతున్న గ్లోబల్ సిటీ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంది. దీని వెనుక ఉన్న మూడు ప్రధాన విభాగాలు ఇవే:

**పాలనా సంస్కరణలు**

కాలం చెల్లిన నిబంధనలను పక్కనబెట్టి, డిజిటల్ మరియు పారదర్శక పద్ధతుల్లో పౌర సేవలను వేగంగా అందించడం.

**మెరుగైన ప్రజా ఆరోగ్యం :** నగర ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం, కాలుష్య నివారణ మరియు పర్యావరణ హిత ప్రాజెక్టులకు పెద్దపీట వేయడం.వ్యాపారాల సరళీకరణ : అంతర్జాతీయ సంస్థలు, స్థానిక వ్యాపారులకు అనుమతుల ప్రక్రియను సింగిల్ విండో విధానంలో మరింత సులభతరం చేయడం.

**ప్రజాభిప్రాయ సేకరణ.. గడువు ఎప్పుడంటే?**

ఈ బిల్లు చట్టరూపం దాల్చడానికి ముందు నగర ప్రజల, నిపుణుల భాగస్వామ్యం ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ఈ ముసాయిదాపై ప్రజాభిప్రాయ సేకరణకు తెరలేపింది. నగరానికి చెందిన మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు మరియు సాధారణ ప్రజలు ఈ బిల్లుపై తమ అమూల్యమైన సలహాలు, సూచనలను జులై 24, 2026 లోపు ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. ప్రజలు తమ అభిప్రాయాలను ఆన్‌లైన్ ద్వారా కానీ లేదా లిఖితపూర్వక పత్రాల రూపంలో కానీ పురపాలక శాఖకు నేరుగా అందజేయవచ్చు. ప్రస్తుతం వేగంగా విస్తరిస్తున్న ఐటీ కారిడార్, మెట్రో పరిధులు మరియు అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రధాన నగర పరిధిని అంతర్జాతీయ స్థాయి మెట్రోపాలిటన్ ప్రమాణాలకు అనుగుణంగా మార్చడానికి ఈ బిల్లు ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## కారేపల్లి సోషల్ వెల్ఫేర్ గురుకులాన్ని సందర్శించిన జోనల్ అధికారి

- విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలని అధికారులకు సూచన


**టీ మీడియా,జూలై05,సింగరేణి(కారేపల్లి):**



సింగరేణి మండల కేంద్రంలోని కవిత ఇంజినీరింగ్ కళాశాల భవనంలో తాత్కాలికంగా నిర్వహిస్తున్న ఇల్లందు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకులాన్ని భద్రాద్రి (ఫోర్త్) జోనల్ అధికారి పోతుల అపర్ణ ఆదివారం ఆకస్మికంగా సందర్శించి విద్యా,వసతి,భోజన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ముందుగా వంటశాలను సందర్శించిన ఆమె అక్కడి నిర్వాహకులతో మాట్లాడి విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత,మెనూ అమలు తీరును పరిశీలించారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం,నాణ్యమైన భోజనం ప్రతిరోజూ సమయానికి అందుతున్నదీ లేదీ ఆరా తీశారు.ఆహార పదార్థాల నిల్వ,పరిశుభ్రత,వంటశాల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.సబ్జెక్టుల వారీగా వారి అభ్యాస స్థాయిని తెలుసుకుంటూ,చదువుపై ఆసక్తి,బోధన నాణ్యత,ఉపాధ్యాయుల పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.విద్యార్థినులకు అందుతున్న తాగునీటి సౌకర్యం,మరుగుదొడ్లు,వసతి గృహాలు,తరగతి గదుల నిర్వహణ,పరిశుభ్రత,ఆరోగ్య పరిస్థితులు,భద్రతా చర్యలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ,తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ అన్ని గ్రూపులలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఖమ్మం జిల్లా విద్యార్థుల కోసం తిరుమలయపాలెంలో బాలురకు, టేకులపల్లిలో బాలికలకు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థుల కోసం అన్నపురెడ్డిపల్లిలో బాలురకు,ములకలపల్లిలో బాలికలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని వెల్లడించారు.అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం గురుకుల సంక్షేమ పాఠశాలలు,కళాశాలల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని,విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి,పౌష్టికాహారం,భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ వాణి,వైస్ ప్రిన్సిపల్ రత్నలత, బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారు.

## మంత్రిని కలిసిన మండల ,పట్టణ అధ్యక్షులు

**టీ మీడియా, జులై 5, ఆత్మకూరు:**



మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ని మినిస్టర్స్ క్వార్టర్స్, హైదరాబాద్ లో కలిసిన నూతన మండలపట్టణ అధ్యక్షులు. ఆత్మకూర్, అమరచింత నూతన మండల మరియు పట్టణ అధ్యక్షులకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్న గారిచే సన్మానం అందుకున్నారు.నూతనంగా ఎన్నికైన అమరచింత మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి , ఆత్మకూర్ మండల అధ్యక్షులు నాగేష్ గ, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి .నాగేష్ , శ్రీనివాస్ లను శాలువాతో ఘనంగా సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం గీత పారిశ్రామిక సహకార సంస్థ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, అమరచింత ఆత్మకూర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కుటుంబ భరోసా కళ్యాణ కానుక

- వివాహానికి రూ.10 వేల ఆర్థిక సాయం

**టీ మీడియా,జులై 05,సింగరేణి(కారేపల్లి):**



ఖమ్మం జిల్లా సింగరేణి మండలానికి చెందిన దివంగత బర్మవత్ నాగేశ్వరరావు పెద్ద కుమార్తె వివాహానికి తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్-- కుటుంబ భరోసా కళ్యాణ కానుక పథకం కింద రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్,జిల్లా అధ్యక్షుడు వెంకట్,జిల్లా కోశాధికారి తిరుపతిరావు,మండల అధ్యక్షుడు పిచ్చయ్య పాల్గొని కుటుంబ సభ్యులకు రూ.10 వేల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న కుటుంబ భరోసా కళ్యాణ కానుక పథకం ద్వారా సభ్యుల కుటుంబాలకు అవసరమైన సమయంలో ఆర్థిక చేయూత అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. దివంగత బర్మవత్ నాగేశ్వరరావు కుటుంబానికి వివాహ వేళ కొంత ఊరట కల్పించేందుకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు.భవిష్యత్తులో కూడా సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని,ప్రతి సభ్యుడికి సంస్థ అండగా నిలుస్తుందని తెలిపారు.ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అందించిన కుటుంబ భరోసా కళ్యాణ కానుకకు కుటుంబ సభ్యులు రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్,సలహాదారు ఆదినారాయణ, మండల కుటుంబ భరోసా ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్,వెంకన్న, రియాజ్,అనిల్,నాగేశ్వరరావు,కన్ని,వినోద్,చంటి పాల్గొన్నారు.



## రైతు ఆశీర్వాద సభా స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**టీ మీడియా,జులై 05, ముదిగొండ**

ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య అధ్యక్షతన ఈ నెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు గారి ఆధ్వర్యంలో జరుగు రైతు ఆశీర్వాద భారీ బహిరంగ సభ స్థలాన్ని ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు చెప్పిన సమయానికి రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయటం వలన రైతులు ఆనందాల వ్యక్తం చేస్తున్నారని కావున ఈ నెల 9వ తారీఖున జరుగు రైతు ఆశీర్వాద సభకు రైతులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో పాల్గొని ఈ రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేసి మనకోసం పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు..



## ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే కందాల

**టీ మీడియా, జూలై 5 పాలేరు:**

శ్రీ ముత్యాలమ్మ తల్లి కటాక్షంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలు, సిరి సంపదలతో విరజిల్లుతూ సుభిక్షంగా ఉండాలని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆకాంక్షించారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లి మండలం బూదుల బండ గ్రామంలో ఆదివారం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రతిష్ట కార్యక్రమంలో కందాల పాల్గొని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ పదవులు ఉన్న లేకున్నా తాను నిత్యం ప్రజలతోనే ఉంటూ వారి శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తనకు ఏ రాజకీయ వ్యత్యాసం, ఎవరిపైన ద్వేషం ఏమాత్రం ఉండబోదని, తాను నిరంతరం అన్ని వర్గాల ప్రజల కష్టాల్లో అండగా ఉంటానని కందాల ఉపేందర్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాకాసి అలల ధాటికి మత్స్యకారుల బోటు బోల్తా..

- ఒకరు సేఫ్.. మరో ఆరుగురి కోసం..

**టిమీడియా, జులై 5, విశాఖ :**




విశాఖ సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల కోసం గాలింపు కొనసాగుతోంది. నేవీ, మెరైన్, కోస్ట్‌గార్డ్ టీమ్‌ల రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి ఈనెల 1న చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో చిక్కుకున్నారు. దీంతో.. అలర్ట్ అయిన అధికారులు.. వారి జాడ కోసం సముద్ర తీరంలో గాలిస్తున్నారు. అయితే.. సముద్రంలో అలల తాకిడికి మత్స్యకారుల బోటు బోల్తా పడినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో మత్స్యకారుడు కారె చిన్న సేఫ్ గా బయటపడ్డాడు.. మరో షిప్‌లో కారె చిన్నకు ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. మరో ఆరుగురి కోసం గాలింపు కొనసాగుతోంది..ఒక మత్స్యకారుడు సేఫ్ గా ఉన్నట్టు ఎమ్మెల్యే వంశీకృష్ణకు సమాచారం అందింది.. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఆరా తీశారు. విశాఖ కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

**తల్లడిల్లితున్న కుటుంబాలు..**

ఇక.. అటు.. మత్స్యకారుల కుటుంబాలు తల్లడిల్లిపోతున్నాయి. తమవారి జాడ ఎక్కడ అంటూ కన్నీరుమున్నీరు అవుతున్నాయి. నిన్న మధ్యాహ్నం 2గంటలు, 3గంటల సమయంలో ఫోన్లు చేసిన జాలర్లు.. 4గంటలకు తీరానికి చేరుకుంటామని చెప్పారు. అయితే.. ఫిషింగ్ హార్బర్‌కు చేరుకోకపోవడంతో మత్స్యకారులకు ఫోన్లు చేయగా.. అందరి ఫోన్లు స్విచ్ఛాఫ్ అయ్యాయి. దీంతో.. వారి కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. గంటలు గడుస్తున్నా ఆచూకీ లభించకపోవడంతో అల్లాడిపోతున్నారు. ఎక్కడున్నారో.. ఏమయ్యారోనంటూ గుండెలు బాదుకోవడం కలసివేస్తోంది. తమ కుటుంబాలకు వాళ్లే దిక్కు అంటూ రోదిస్తున్నారు.

**విశాఖ హార్బర్ నుంచి చేపలవేటకు..**

సముద్రంలో చిక్కుకున్నవారిలో అప్పలరాజు, బండియ్య, గరగయ్య, సీతుడు, చిన్నఅమ్మోరు, చిన్నయ్య అనే మత్స్యకారులు ఉన్నారు. మత్స్యకారుల ఆచూకీ కోసం అధికారులు ముమ్మరంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. వీరిలో చిన్నా ఆచూకీ మాత్రమే లభించింది. సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల కోసం గాలింపు కొనసాగుతోంది. నేవీ, మెరైన్, కోస్ట్‌గార్డ్ టీమ్‌ల రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి ఈనెల 1న చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో చిక్కుకున్నారు. దీంతో.. అలర్ట్ అయిన అధికారులు.. వారి జాడ కోసం సముద్ర తీరంలో గాలిస్తున్నారు. అయితే.. సముద్రంలో అలల తాకిడికి మత్స్యకారుల బోటు బోల్తా పడినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో మత్స్యకారుడు కారె చిన్న సేఫ్ గా బయటపడ్డాడు.. మరో షిప్‌లో కారె చిన్నకు ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. మరో ఆరుగురి కోసం గాలింపు కొనసాగుతోంది..ఒక మత్స్యకారుడు సేఫ్ గా ఉన్నట్టు ఎమ్మెల్యే వంశీకృష్ణకు సమాచారం అందింది.. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఆరా తీశారు. విశాఖ కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

**తల్లడిల్లితున్న కుటుంబాలు..**


ఇక.. అటు.. మత్స్యకారుల కుటుంబాలు తల్లడిల్లిపోతున్నాయి. తమవారి జాడ ఎక్కడ అంటూ కన్నీరుమున్నీరు అవుతున్నాయి. నిన్న మధ్యాహ్నం 2గంటలు, 3గంటల సమయంలో ఫోన్లు చేసిన జాలర్లు.. 4గంటలకు తీరానికి చేరుకుంటామని చెప్పారు. అయితే.. ఫిషింగ్ హార్బర్‌కు చేరుకోకపోవడంతో మత్స్యకారులకు ఫోన్లు చేయగా.. అందరి ఫోన్లు స్విచ్ఛాఫ్ అయ్యాయి. దీంతో.. వారి కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. గంటలు గడుస్తున్నా ఆచూకీ లభించకపోవడంతో అల్లాడిపోతున్నారు. ఎక్కడున్నారో.. ఏమయ్యారోనంటూ గుండెలు బాదుకోవడం కలసివేస్తోంది. తమ కుటుంబాలకు వాళ్లే దిక్కు అంటూ రోదిస్తున్నారు.

**విశాఖ హార్బర్ నుంచి చేపలవేటకు..**

సముద్రంలో చిక్కుకున్నవారిలో అప్పలరాజు, బండియ్య, గరగయ్య, సీతుడు, చిన్నఅమ్మోరు, చిన్నయ్య అనే మత్స్యకారులు ఉన్నారు. మత్స్యకారుల ఆచూకీ కోసం అధికారులు ముమ్మరంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. వీరిలో చిన్నా ఆచూకీ మాత్రమే లభించింది.

## నాగన్న కుటుంబాన్ని పరామర్శించిన కందాల

**టీ మీడియా జూలై 5 పాలేరు:**



అనారోగ్యంతో మృతి చెందిన విప్లవ, ప్రజా చైతన్య గాయకుడు, అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అరుణోదయ నాగన్న ( పరకాల నాగన్న ) కుటుంబాన్ని ఆదివారం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. నాగన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నాగన్న మృతి పట్ల సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు కందాల తమ ప్రగాడ సానుభూతి తెలిపారు. అనారోగ్యంకి గురైన సమాచార వివరములను నాగన్న సతీమణి లక్ష్మక్క, కుమారుడు అజయ్ నుంచి కందాల అడిగి తెలుసుకున్నారు. నాగన్న తన జీవితం అంతా ప్రజల కోసమే అంకితమై, విప్లవోద్యమంలో కొనసాగుతూ తన పాటలతో ప్రజలను చైతన్యపరిచి పోరాటశీ లో ముందు నిలిచారని కొనియాడారు. సమాజంలోని పీడిత వర్గ ప్రజల పక్షాన నిలబడి, తన పాటలతో ప్రభుత్వాలని నిలదీస్తూ హెచ్చరించేవాడని, పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజా చైతన్య కళాకారుడైన అరుణోదయ నాగన్న ను కోల్పోవడం ప్రజలకి, ప్రధానంగా కళాకారులకి తీరని లోటనీ. ఆవేదన వ్యక్తం చేశారు.నాగన్న మృతితో కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని, వారికి మనో ధైర్యం చెప్పి, తాను ఎప్పుడూ అండగా ఉంటానని కందాలు ఉపేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. నాగన్న కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ముంబయి అతలాకుతలం

- పలు విమానాలు రద్దు
- అంబానీ కాన్వాయ్‌కు తప్పిన ప్రమాదం





**టీ మీడియా, జూలై 5 ,ముంబయి :** ముంబయిని భారీ వర్షాలు, ఈదురుగాలులు అతలాకుతలం చేస్తున్నాయి. దీనితో ఆదివారం ఇండిగోకు చెందిన నాలుగు విమానాలు రద్దు కాగా, వివిధ సంస్థలకు చెందిన 13 ల్యాండింగ్ విమానాలను సమీపంలోని విమానాశ్రయాలకు దారి మళ్లించామని, అవి సురక్షితంగా ముంబయిలోనే ల్యాండ్? అయ్యాయని అధికారిక వర్గాలు తెలిపాయి.భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరాల్సిన 90 శాతం విమానాలు గంటకు పైగా ఆలస్యంగా నడుస్తున్నాయి. రావాల్సిన విమానాల్లో 45 శాతం ఆలస్యంగా నడుస్తున్నాయి. దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదానీ గ్రూప్?, ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) సంయుక్తంగా ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్నారు.రద్దు అయిన నాలుగు ఇండిగో విమానాల్లో 6ఈ 395 (దిల్లీ-ముంబయి), 6ఈ 5273 (ముంబయి-ఇండోర్), 6ఈ 552 (ఇండోర్-ముంబయి), 6ఈ 6613 (ముంబయి-దిల్లీ) ఉన్నట్లు సమాచారం. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వర్గాల సమాచారం ప్రకారం, ఈ విమానాశ్రయం రోజుకు 980 నుంచి 1000 విమానాల రాకపోకలను నిర్వహిస్తుంది. ఇక్కడ గంటకు సగటున 48 విమానాల రాకపోకలు జరుగుతుంటాయి.

**అంబానీ కాన్వాయ్‌కు తప్పిన ప్రమాదం**

ప్రముఖ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ కాన్వాయ్?కు ఆదివారం పెను ప్రమాదం తప్పింది. పశ్చిమ శివారులోని బంద్రా ప్రాంతంలో ఒక భారీ చెట్టు అంబానీ కాన్వాయ్ ముందే కూలిపోయింది. దీనితో అందులోని వారికి పెను ప్రమాదం తప్పింది. చెట్టు కూలడంతో కాసేపు ట్రాఫిక్? జామ్ ఏర్పడింది. అయితే అధికారులు సదరు చెట్టును తొలగించి ట్రాఫిక్?ను క్లియర్ చేసింది.

**చెట్టు కూలి 63 ఏళ్ల వృద్ధుడు మృతి**

కుర్లాలోని కమాని ప్రాంతంలోని నవపాడలో ఒక చెట్టు కూలడంతో 63 ఏళ్ల యూనస్? కుందవాలా మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నవపాడలోని బీఎంసీ పాఠశాల సమీపంలోని గోమ్స్? గౌన్? బిల్డింగ్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది. బలమైన గాలి కారణంగా ఒక పెద్ద చెట్టు పక్కనే ఉన్న దుకాణంపై పడిపోయింది. ఆ సమయంలో యూనస్? కుందవాలా దుకాణంలో ఉన్నారు. భారీ చెట్టు పడడంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు ఆయనను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, బాధితుడు మార్గమధ్యంలోనే మరణించాడు.

**రెడ్ అలర్ట్?**

భారీ వర్షాలతో ముంబయిలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. దీనితో వాహనాల రాకపోకలు స్తంభించాయి. మెట్రో మార్గాల్లోనూ అంతరాయం ఏర్పడుతుంది. ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో వాతావరణ శాఖ రెడ్? అలర్ట్ జారీ చేసింది. సముద్రపు అలలు 4.19 మీటర్ల ఎత్తున ఎగసిపడే అవకాశం ఉందని పేర్కొంది. అందుకే తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నేపథ్యంలో ప్రజల కోసం 1916 హెల్ప్?లైన్ నంబర్?ను బీఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే జలదిగ్బంధంలో చిక్కుకున్న ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు.

## ధరణిలో దొంగలు

జరిగినట్లు తేల్చారు.

**పాత సాఫ్ట్‌వేర్ కొనసాగుతున్న సమయంలోనూ**

మేడ్చల్ జిల్లా రావెల్‌కోల్‌లోని నాలుగు పార్శిళ్లలో ఎకరాల కొద్దీ భూములు వేరే వారి పేర్లపైకి మారినట్లు గుర్తించారు. ఒకచోట 16 ఎకరాలు, మరోచోట 15.28 ఎకరాలు ఇతరుల పేర్లపైకి మారినట్లు తేల్చారు. రంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాల్లో, సిద్దిపేట జిల్లా కుక్కునూరుపల్లి మండలంలో విలువైన భూములు, జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో కొన్ని పట్టా భూములు ఇతరుల పేర్లపైకి మారాయి. వికారాబాద్, మహబూబ్‌నగర్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈ అక్రమం అనుపానులు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. అయితే ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్కడా మార్పు చేర్పులు జరగలేదు.ధరణి పోర్టల్ సాంకేతికతలోని లొసుగులను గుర్తించిన పలువురు వ్యక్తులు అక్రమానికి తెరలేపినట్లు తెలిసింది. మీ-సేవా, తహసీల్దారు-సంయుక్త సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు దస్త్రాలు ఏవీ రాకున్నా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో వివిధ కార్యాలయాల్లోని సిబ్బంది సాయం తీసుకుని హక్కులను మార్చేసినట్లు అంచనాకు వచ్చారు. ఈ తతంగంలో హైదరాబాద్‌లోని భూ పరిపాలన ప్రధాన కమిషనర్-సీసీఎల్?ఏ కార్యాలయానికి చెందిన ఇద్దరి హస్తం ఉన్నట్లు విచారణ బృందం తేల్చింది. కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ కీలక వ్యక్తి, నిజామాబాద్ జిల్లాకు చెందిన కంప్యూటర్ పరిజ్ఞానమున్న మరో వ్యక్తి సహకారంతోనూ కొన్ని భూములపై హక్కుల మార్పిడి జరిగినట్లు తెలిసింది. ధరణి పోర్టల్ భూభారతిగా మారిన తర్వాత పాత సాఫ్ట్‌వేర్ కొనసాగుతున్న సమయంలోనూ కొన్ని జిల్లాల్లో హక్కులను మార్చినట్లు అనుమానిస్తున్నారు.

**ధరణి ఆపరేటర్లకు నోటీసులు**


విచారణ బృందం గుర్తించిన అనుమానితుల్లో కొందరు రెవెన్యూ అధికారులు, సిబ్బంది, మాజీ ఉద్యోగులు ఉన్నట్లు సమాచారం. పలు ఆన్‌లైన్ సెంటర్ల నిర్వాహకులు, గ్రామస్థాయి సిబ్బంది, దళారులు సైతం ఈ ముఠాలో ఉన్నట్లు తెలిసింది. వారిలో కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ఆన్‌లైన్‌లో ఎలాంటి దరఖాస్తులు, వినతులు లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా జరిగిన లావాదేవీలను గుర్తించారు. ఇందుకు బాధ్యులైన తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, ధరణి ఆపరేటర్లకు పలు జిల్లాల కలెక్టర్లు నోటీసులు అందజేసినట్లు తెలిసింది.

## న్యూ లక్ష్మీపురంలో నిరంతరాయంగా.. ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ దరఖాస్తుల నమోదు

- గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న వార్డు సభ్యులు మహ్మద్ నజీర్
- నజీర్ సేవలను అభినందిస్తున్న గ్రామస్తులు

**టీ మీడియా, జూలై 5 , ముదిగొండ :**





న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు గ్రామ ప్రజల కోసం ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ దరఖాస్తుల భర్తీ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆదివారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిరంతరాయంగా ఈ దరఖాస్తులను పూర్తి చేస్తున్నారు.అలాగే ప్రతి రోజు తనకు వెసులుబాటు ఉన్న సమయంలో అందుబాటులో ఉంటున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బిఎల్ఏ,6వ వార్డు సభ్యులు మహ్మద్ నజీర్ ప్రత్యేక చొరవ తీసుకుని విరామం లేకుండా సేవలు అందిస్తున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఆయన నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, దరఖాస్తుల పూర్తికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ నిబద్ధతతో పనిచేస్తున్నారు.సమయం ఏదైనా సరే, నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి, సేవలకు అందుబాటులో ఉంటున్న మహ్మద్ నజీర్ కృషిని న్యూలక్ష్మీపురం గ్రామస్తులు, బిఆర్ఎస్ పాలక వర్గం, సర్పంచ్ సలీమా ఖాసీం ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.